

# హైదరాబాద్ వార్త

# న్యూ ఇయర్‌పై డ్రగ్స్ ముఠా కన్ను

### అప్రమత్తమైన పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ● ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు



హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త : ఈఏడాది మరికొద్ది రోజుల్లో ముగియనుండటంతో న్యూఇయర్ హడావిడి మొదలైంది.అందుకు అనుగుణంగా వ్యాపారులు తదితరులు ఏర్పాట్ల లో నిమగ్నమైపోయారు. నూతన సంవత్సరం సందర్భంగా డ్రగ్స్ విక్రయదారులు కూడా సిద్ధమౌతున్నారు. ప్రతియేటా న్యూఇయర్ వేడుకలకు నగరంలో భారీగా డ్రగ్స్ సరఫరా అవుతుందని గుర్తించిన పోలీసులు దానిని అడ్డుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. కార్పొరేట్ హంగులతో దూసుకెళ్తున్న నగరంలో డ్రగ్ స్కల్చర్ మాత్రం రోజురోజుకూ పెరుగుతుంది. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి పెద్దమొత్తంలో మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకునాన సరఫరా దారులు మాత్రం వెనకడుగు వేయడం లేదు. విద్యార్థులను టార్గెట్ చేయడంతోపాటు మసాజ్ సెంటర్లు, పబ్‌లు, బార్‌లలో యథేచ్ఛగా విక్రయాలు సాగుతున్నాయి. నార్కోటిక్, డ్రగ్స్ విభాగాలు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ పోలీసులు అప్పుడప్పుడు ఒకరిద్దరిని పట్టుకున్నప్పటికీ డ్రగ్స్ సరఫరాను పూర్తిగా అదుపు చేయలేకపోతున్నారు. పోలీసుల నిఘాకు చిక్కకుండా తమ నెట్‌వర్క్‌ను పెంచుకున్న సరఫరా దారులు ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థి వీసాపై వస్తూ ఈదందాను ఇక్కడ విస్తరిస్తున్నారు. ముఖ్యంగా ఈముఠాలు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. కోడ్ భాషలోప్రచారం చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా తమపని కానిచ్చేస్తున్నారు. ముఖ్యంగా డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులను గుర్తించి వారితో పరిచయం పెంచుకుంటున్నారు. మత్తు ముందు గురించి కోడ్‌భాషల ద్వారావారికి వివరిస్తూ దందా ప్రారంభిస్తున్నారు. గతంతో రిస్క్‌తీసుకోకుండా పరిచయం ఉన్నవారు,స్నేహితుల ద్వారానే డ్రగ్స్ విక్రయించేవారు. క్రమేణా దందాను పెంచాలనే ఆలోచనతో వ్యాపారులు కొత్త పంథాను ఎంచుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థుల ఫోన్ నెంబర్లు,సోషల్ మీడియా అకౌంట్లను సేకరించి వారికి డ్రగ్స్ రుచి చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**కోడ్ భాషలో..** ప్రతియోటా నమోదవుతున్న కేసుల ఆధారంగా డ్రగ్స్ సరఫరా విపరీతంగా పెరిగిపోయిందని గుర్తించిన పోలీసులు ఈదందాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రెండేళ్లుగా పలువు రుని అరెస్ట్ చేసి కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడంతో సరఫరాదారులు పంతా మార్చారు. సోషల్‌మీడియా ద్వారా వ్యవహారం సాగిస్తూ అనుమానం రాకుండా వివిధ పేర్లతో కోడ్‌భాషల్ ఎవరికి కావాలి..ఎంతమోతాదు..ఎక్కడికి డెలివరీ చేయాలనే అంశాలన్నింటినీ కోడ్‌లోనే కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ లో చిన్నచిన్న ఏజెంట్లతో సరఫరా సాగిస్తుండగా పెద్దపెద్దడీలర్లు, ఢిల్లీ,ముంబై, బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆధారాలు గతంలో పోలీసులకు లభించాయి.

**ప్రత్యేక బృందాలు..** న్యూఇయర్ నేపథ్యంలో డ్రగ్స్,గంజాయి ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులు వెల్లడించారు. కొత్తసంవత్సర వేడుకలు సజావుగా సాగేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు.అందుకు ప్రత్యేకంగా టీంల ఏర్పాటు చేయడంతోపాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈవెంట్ నిర్వాహకులుకానీ,బార్లు,రెస్టారెంట్లలో డ్రగ్స్ సరఫరా చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం
చేస్తున్న వరుసగవివేకానంద, మాధవం కృష్ణారావు, కాలేరు వెంకటేష్

## ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలు

### రాష్ట్రంలో కొలువు దీరిన మూడో అసెంబ్లీ

**హైదరాబాద్..** తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ కొలువు దీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు.అయితే ఈ రోజు ప్రమాణ స్వీకారం చేయనివారిలో టి.పద్మారావుగౌడ్, గోషామహల్ నుంచి ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌లు ఉన్నారు.కాగా అంతకు ముందు చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్ ఒవైసీతో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించారు. అనంతరం ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు.

**ప్రమాణ స్వీకారం చేసినవారిలో..** లాస్య నందిత, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, చామకూర మల్లారెడ్డి, దానం నాగేందర్, సుధీర్‌రెడ్డి, కెపి వివేకానంద, కాలేరు వెంకటేష్, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపినాథ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ముఠా గోపాల్, ప్రకాశ్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు ప్రమాణం చేశారు.

**ఎఐఎం ప్రమాణ స్వీకారం చేసినవారు..** అహ్మద్ బిన్ అబ్దుల్ బలాలా, జాఫర్ హుస్సేన్, కౌసర్ మైనుద్దీన్, జుల్ఫికర్ అలీ, మహ్మద్ మజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్ ప్రమాణం చేశారు.

**మూడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన మాధవరం**

**కెపిహెచ్‌బి కాలనీ..** కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ శాసనసభ్యునిగా వరుసగా మూడోవసారి ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అక్బరుద్దీన్ ఒవైసీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా ఎన్నికైన 119మంది ఎమ్మెల్యేలతో మాధవరం కృష్ణారావు కూడా ఉన్నారు. తనపై విశ్వాసం ఉంచిన కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మూడవసారి**
**ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద**

**నిజాంపేట్..** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మూడవసారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా కెపి వివేకానంద ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడవసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌లకు, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఉత్సాహంగా సాగిన వేవ్ రన్

### ప్రారంభించిన ఐటిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్

హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని ప్రముఖ ఐటీసెజ్ వేవ్‌రాక్‌లో ఐదో "వేవ్ రన్ "అయిన మినీ మారథనాన్‌ను ఉత్సాహపూరిత వాతావరణంలో శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఐటిశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 3500 మందికి పైగా రన్నర్లు పాల్గొన్నారు. ఈరన్ ద్వారా "అనుసంధానం స్థిరత్వం " అనే అంశంపై సందేశం ఇచ్చారు. ఈఏడాది రన్‌థీమ్ "సమానత్వానికి లింగం లేదు" అసందర్భంగా జయేష్‌రంజన్ మాట్లాడుతూ ఈవేవ్‌రన్ అద్భుతమైన ప్రోగ్రాం అన్నారు. కొవిడ్‌కు ముందు కొన్నిసంవత్సరాలు ఈరన్‌ను హోస్ట్ చేశారన్నారు. కొవిడ్ అనంతరం ఈపరుగుతును తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈపరుగుకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. 3కే, 5కే, 10కే విభాగాలోన్ల వేలాది మంది ఈరన్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఈరన్‌లో అధికమంది ఇక్కడి ఉద్యోగులు, తమ పిల్లలు,కటుంబాలతో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. జీవన విధానంలో స్త్రీ,పురుషుల సమానత్వం అనే గొప్పలక్ష్యంతో ఈరన్ నిర్వహించారని తెలిపారు. ఈకార్యక్రమంలో వేవ్‌రాక్ హెడ్ కల్నల్ సంజయ్ భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

## 'మహాలక్ష్మీ పథకం' పట్ల మహిళల హర్షం

### బస్సుల్లో స్వీట్లు పంచుకుంటూ సంబురాలు



మహిళా ప్రయాణికులకు స్వీట్లు తినిపిస్తున్న శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త: మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ పథకం 'మహాలక్ష్మీ పథకం"ను శనివారం సిఎం చేతులో మీదుగా ప్రారంభించన నేపథ్యంలో ఆర్టీసి బస్సుల్లో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈపథకం మధ్యతరగతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఆర్టీసిబస్సులో ప్రయాణిస్తూ మహిళా ప్రయాణికులకు స్వీట్లను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దేవి, వరలక్ష్మి, ప్రసన్న, తిరపతమ్మ, అబ్బుబాయ్, జాంగిర్ బాయ్, సాయి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అజారుద్దీన్ తనయుడు అసద్



ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజారుద్దీన్ తనయుడు మహమ్మద్ అసద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షేక్‌పేట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షేక్‌పేట్ నాలా వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రీతి, రమేష్, జ్యోతి, సోనీ, జయమ్మ, గీతమ్మ, సి.రాజు, సిహెచ్ నర్సింగ్‌రావు, నారంరెడ్డి, హనుమంతు, నవీన్, జీవన్, చిన్న, అఫ్రోజ్, మక్బూల్, నాజం, ఉమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బందిని కాంగ్రెస్ కార్యకర్తలు సత్కరించారు.

## విద్యార్థులందరు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుకోవాలి

చిక్కడపల్లి డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆధునిక ప్రపంచంలో పోటీపడేందుకు విద్యార్థులందరు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుకోవాలని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎంబిఎ నూతన బ్యాచ్ ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట ప్రముఖులుగా ఉస్మానియా విశ్వవిద్యాల యం సీనియర్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పివి.రమణ, అకాడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.రిషికాంత్, డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ కె.రత్న, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ పి.నాగరాజు, ప్రిన్సిపాల్ పి.నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యాసంస్థ చైర్మన్ చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి, కార్యదర్శి బెల్లంపల్లి ఎమ్మెల్యే డాక్టర్ జి.వినోద్, కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజ వివేక్ తదితరులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంస్థలో ఉన్న వసతులు, తరగతి గదులు, లైబ్రరీ భవనంలో ఉన్న 6500 పుస్తకా లను పరిచయం చేశారు. డిసెంబర్-23 నుంచి జూన్-2024 విద్యాసంస్థలో సంస్థ విజయాలు, ఫలితాలు, ప్లేస్‌మెంట్, రాబోయే కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఎంబిఎ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కె.రత్న వివరించారు.

# మహాలక్ష్మీ పథకం అమలు అభినందనీయం

### ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి

కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు తెలంగాణ ప్రభుత్వం మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి తెలిపారు. శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లో పికెట్ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత ప్రయాణం మహాలక్ష్మీ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పికెట్ డిపో మేనేజర్ ఎల్.రవింద్, అసిస్టెంట్ మేనేజర్ యశ్వని, కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ జి.వి.వెన్నెల గద్దర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్, మర్రి అమరేందర్ రెడ్డి, ఆర్.డి.నాగేశ్, శ్యామ్‌సన్ రాజు, ఎస్.వెంకటేశ్, శ్రీరామ్ ఆనంద్,డి.బాబురావ్, నందికంటి రవి, బాబురావ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**
**ఏర్పాటుచేయడం అభినందనీయం : డిసిపి చందనా దీప్తి**

మహిళల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి బస్సుల్లో ప్రయాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి తెలిపారు. శనివారం సికింద్రాబాద్ స్టేషన్ 16 బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత ప్రయాణ మహిళా లక్ష్మి పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్, అసిస్టెంట్ మేనేజర్లు శ్రీపతి క్రిష్ణ, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



జెబిఎస్ వద్ద మహిళలకు ఉచిత
ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిసిపి చందనా దీప్తి తదితరులు

## మహిళా మణులు ఏమన్నారు..

### ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళల అభిప్రాయాలు

కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: శనివారం నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం పట్ల ఆనందోత్సహాలను తెలుపుతున్నారు. మహిళలు ఒకరికొకరు స్వీట్లు తనిపించుకుంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన చెందుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళలు తమ అభిప్రాయాలను తెలియజేవారు.

**ఉచిత బస్సు ప్రయాణం ఆనందాన్ని ఇచ్చింది : డి. విమల, అడ్డగుట్ట**



బస్సు చార్జీలు విపరీతంగా పెరిగిపోవడంతో మా నెలసరి ఖర్చులు పెరిగిపోయాయి. ప్రైవేట్ ఉద్యోగం చేసే మాకు జీతం కూడా అంతంత మాత్రమే. వచ్చిన జీతంలోనే ఆర్టీసీ చార్జీలు బరించాల్సి వచ్చింది. కొన్ని రోజల కిందట పెరిగిన చార్జీలతో చాలా ఇబ్బందులు పడ్డాము. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉంది.

**ఆలోచించాల్సిన బాధ తప్పింది**
**సువర్ణ, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ అడ్డగుట్ట**



తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. కొన్ని దేవాలయాలలో దర్శనం చేసుకోడానికి వెళ్ళాలంటేనే బస్సు చార్జీలు అధికంగా ఉండడం వల్ల ఎంతో వ్యాయం అవుతోంది. ఖర్చులకు బయపడి ఎక్కడికి వెళ్ళాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సి వచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన రాష్ట్రవ్యాప్త ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇప్పుడు ఆలోచించాల్సిన బాధ తప్పినట్లైంది.

**ప్రతినెల ఎంతోకొంత దాచుకోవడానికి**
**వెలుసుబాటు: ఆర్‌డీ లక్ష్మీ, అడ్డగుట్ట**



వచ్చే ఆదాయంలో బస్సు చార్జీలకు ఇంతని ప్రత్యేకంగా పక్కన పెట్టుకోవాల్సి వచ్చేది. లేదంటే బస్సు పాస్ తీసుకోవాల్సి వచ్చేది. దీంతో ఆర్థికంగా మాపై ఎంతో భారం పడేది. బస్సు చార్జీలను చూసి చాలా బాధనిపించేది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇకనుంచి ప్రతినెల ఎంతోకొంత దాచుకోడానికి ఉపయో గపడుతుందని ఆనందంగా ఉంది.

## మంత్రి పొన్నంకు అభినందనలు



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న గౌడ కల్లుగీత సంఘాల నాయకులు

హైదరాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాల గౌని బాల్ రాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిశారు. మంత్రికి వారు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు కల్లుగీత వృత్తి దారుల సంక్షేమానికి పెద్ద పీట వేయాలని మంత్రిని వారు కోరారు. వైన్ షాపుల్లో 25 శాతం గౌడ కులస్థులకు రిజర్వేషన్, ప్రమాదంలో మరణించిన, అంగవైకల్యం చెందిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని వారు మంత్రిని కోరారు. అందుకు మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు ప్రారంభం

### కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించిన కలెక్టర్ భారతీ హోళికేళి




మహిళలతో కలిసి మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్


గచ్చిబౌలి, డిసెంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణలో నూతనంగా పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు రంగారెడ్డి జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్‌లో గల రంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతీ హోళీకేళి ముఖ్యఅతిథిగా హాజరై ఈ పథకాలను ప్రారంభించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటి వరకు తెలంగాణలో అమలు చేస్తున్న 5లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచడంతో పాటు మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణలోని మహిళలందరికి ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నారు. ఈమేరకు జిల్లా వైద్య అధికారులు, ఇతర అధికారులతో కలిసి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించడంతో పాటు మహిళలతో కలిసి ఆర్‌టిసి బస్సులో ప్రయాణించి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భారతీ హోళీకేళి మాట్లాడుతూ మానవుడికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, పేదల ఆరోగ్యానికి చేయూతనందించే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గతంలో 2లక్షలు ఉన్న పరిమితిని ఇప్పటి వరకు 5లక్షల వరకు అనుమతించామని, నేటి నుంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద ప్రతి కుటుంబానికి 10లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం కింద కార్పొరేట్ ఆసుపత్రి స్థాయి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 372 రకాల వైద్య చికిత్సలు అందించనున్నట్లు పేర్కొన్నారు. 1,383రకాల సర్జికల్ చికిత్సలు, డయాలసిస్ రోగులకు సైతం ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా సేవలు అందించే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా రాజీవ్ ఆరోగ్య శ్రీని తీసుకువచ్చినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, కేవలం తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలకు మాత్రమే ఈ అవకాశమని అన్నారు. ఏదైనా గుర్తింపు కార్డుతో బస్సులో ప్రయాణిస్తే జిరో టికెట్‌తో ఒక్క రూపాయి చెల్లించకుండా మహిళలు రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ప్రయాణించవచ్చని అన్నారు. నగరంలో పని నిమిత్తం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించే మహిళా ప్రయాణికులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం: మిద్దెల జితేందర్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మిద్దెల జితేందర్

సైదాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొనడానికి గాంధీభవన్‌కు వచ్చిన రేవంత్‌రెడ్డికి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘన స్వాగతం పలికారు. సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ తెలంగాణాను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు





సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు, సోనియా గాంధీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు బొల్లు కిషన్, మర్రి అమరేందర్ రెడ్డి, నంది కంటి రవి తదితరులు





సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు, సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆదం సంతోష్ కుమార్ తదితరులు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కెకెసి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు**

**సైఫాబాద్..** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి, ఎఐసిసి నేత సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అఖిల భారత అసంఘటిత కార్మికుల అండ్ ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా కెకెసి నాయకులు కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సోనియాగాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెకెసి రాష్ట్ర ఛైర్మన్ కౌశల్‌సమీర్, కో-ఛైర్మన్ దుగ్యాల వేణుగోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి టి.రాజశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, కెకెసి సభ్యులు పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

**కంటోన్మెంట్..** ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు మారుతీ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ధం బల్వంత్ రెడ్డి, బట్టల క్రిష్ణ, ఓం ప్రకాశ్, సదానంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సోనియా గాంధీతోను తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది : బొల్లు కిషన్**

తెలంగాణ రాష్ట్రం 60 యేండ్ల నుంచి పోరాడుతుంటే ప్రజల ఇబ్బందులు, కష్టాలను అర్థం చేసుకొని తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి డాక్టర్ జి.వెన్నెల గద్దర్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి అమరేందర్ రెడ్డిలు తెలిపారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే 2 గ్యారంటీ పథకాలను అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నంది కంటి రవి, బాబురావు ముదిరాజ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, డి.బాబురావు, ఎస్.వెంకటేశ్, శ్యామ్‌సన్ రాజు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు**

**జీడిమెట్ల..** సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా శనివారం రాష్ట్ర కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ మహిళలకు ఉచిత బస్ సౌకర్యము పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టడం జరిగిందని, కనుక తెలంగాణ మహిళలందరూ ఈ ఉచిత బస్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలంగాణ మహిళలందరికీ నాగరాజు పిలుపునిచ్చారు.

**60ఏళ్ళ తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చిన సోనియాగాంధీ : కొలన్ శ్రీనివాస్‌రెడ్డి**

**నిజాంపేట్..** 60ఏళ్ళ తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా మనకు అందించిన తల్లి సోనియాగాంధీ అని, ఈ సందర్భంగా సోనియాగాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తు సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బస్టాప్ వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాలుస్తూ సంబారలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరపటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ తల్లికి రాష్ట్ర ప్రజలందరూ చాలా రుణపడి ఉన్నారని, అందుకే ఈ సారి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. సోనియాగాంధీ ఇలాంటి పుట్టిన రోజులు చాలా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, వంశీ, అనంతయ్య, కెఎస్‌ఆర్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మెహిదీపట్నం..** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మధిన వేడుకలు శనివారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లంగర్‌హౌస్ డివిజన్‌లోని బిసి బాలుర హాస్టల్‌లోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్టం గట్టి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు నాయకులు ఆకుల చంద్రశేఖర్, ముంగి రఘుపాల్‌రెడ్డి, వినోద్‌సింగ్, గిరి, అబ్దుల్ అహ్మద్, రామ్‌కుమార్, కిషన్, హబీబ్, గోవర్ధన్‌రెడ్డి, సియాజ్, వనజా, గిరిజా, సుజాత హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

**నాగారం వేణుగౌడ్ ఆధ్వర్యంలో..** కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కార్వాన్ పన్నిపుర ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్‌బిన్ నాయకులు దుర్గాప్రసాద్, జగన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్..** సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ తెలంగాణ ప్రధాన కార్యాదర్శి, కంటెస్టెడ్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీతాఫల్‌మండిలో ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు తెలంగాణను జన్మదిన బహుమతిగా ఇచ్చారని అన్నారు. తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు వరాలలో భాగంగా రెండు వరాలను ఇప్పుడు అమలులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈరోజు నుంచి ప్రజలు లబ్ది పొందవచ్చని తెలిపారు. మిగిలిన వరాలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని వివరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వల్ల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆటలు ఇక సాగనివ్వమని హెచ్చరించారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగిన దౌర్జన్యాలు ఇక సాగబోవని చెప్పారు. ఈ కార్యాక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, షకీల్‌ఖాన్, వాహిద్, గుంటి కృష్ణ, సందీప్, కొండల్ వెంకటేశ్వర్‌రావు ఇతర నేతలు పాల్గొన్నారు.



ఆర్ట్స్ కాలేజ్ ముందు బర్త్ డే కేక్‌ను కట్ చేస్తున్న ఏగూరి ఉదయ్‌కుమార్, నేతలు



రిక్షాపుల్లర్స్ కాలనీలో జరిగిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జగదీష్‌గౌడ్



చార్మినార్ వద్ద జరిగిన సోనియా గాంధీ జన్మ దిన వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్



ఒయూ ఉద్యోగినులకు చీరెలను పంపిణి చేస్తున్న వలిగొండ నరసింహ్మా నల్లా లతా విశ్వజన్

**సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం**

**అడ్డగుట..** సోనియా గాంధీ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటు టీపీసీసీ ఓబీసీ ప్రధాన కార్యాదర్శి ఎం. మోహన్ ఆధ్వర్యంలో శనివారం నార్త్ లాలాగూడలోని నల్లపోచమ్మ దేవాలయంలోని వీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వందలాదిమంది నిరుపేదలకు అన్నదానం కార్యాక్రమం నిర్వహించారు.

**ఒయూలో ఘనంగా సోనియా గాంధీ భర్త్ డే వేడుకలు**

**తార్నాక..** తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరిచిపోరని టీపీసీసీ మాజీ సంయుక్త కార్యదర్శి, ఒ.యూ పరిశోధక విద్యార్థి ఏగూరి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. ఏగూరి ఉదయ్‌కుమార్ ఆద్వర్యంలో ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సోనియా గాంధీ భర్త్ డే వేడుకలను కేక్‌ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పకుంటా అమలవుతాయన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిని నమ్మి పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారని రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళ్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్, టీజీవీబీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్, ఓ.యూ అధ్యక్షులు తూము నవీన్ యాదవ్, లింగస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకులు జంపాల రాజేష్ తధితరులు పాల్గొన్నారు.

**వివేకానందనగర్‌లో సోనియాగాంధీ జన్మదినం**

**కెపిహెచ్‌బి కాలనీ..** ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్‌లో గల రిక్షాపుల్లర్స్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంటెస్టె కార్పోరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ తెలంగాణ అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాజీ కార్పోరేటర్ భానుప్రసాద్, మహేష్‌గౌడ్, చిరుమర్తిరాజు, ఏకాంతగౌడ్, యాదగిరి యాదవ్, రమేష్, పరుశురాములు, భాస్కర్, ముకయ్య, డీజేరాజు, దుర్గ, దండే శ్రీను, సందీప్, వెంకటస్వామి సాగర్, శిరీష, రాఘవులు, డాన్ వెంకట్, శ్రీను, ఉపేంద్ర, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**కెపిహెచ్‌బి కాలనీ..** ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ పాల్గొని సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి సోనియాగాంధీ నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. ఆట్టడుగు వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందంటే అది సోనియాగాంధీ పెట్టిన బిక్ష అని వివరించారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రవేశపెట్టిందన్నారు. నేడు ప్రజలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి డివిజన్‌లో శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కారయక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, టిపిసిసి కార్యదర్శి నేతి శ్యామ్ సుందర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, పుష్పారెడ్డి, రేష్మ, కృష్ణవేణి, గోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రాజపుత్, మధు, మల్లికార్జునయాదవ్, నర్సింహా యాదవ్, రమేష్ ముదిరాజ్, రమేష్, సత్యనారాయణ, రాజశేకర్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**చార్మినార్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

**చార్మినార్..** రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.నిరంజన్ ఆధ్వర్యంలో శనివారం చార్మినార్ వద్ద ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ సోనియా గాంధీ దృఢ నిశ్చయం వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయ్యిందని తెలిపారు. చార్మినార్ వద్ద పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, పులిపాటి రాజేష్ కుమార్, సయ్యద్ ముజాహుద్దీన్, శ్యామ్ రావు ముదిరాజ్, ఓం ప్రకాష్ శర్మ, మూసాకాశిం, దినేష్, అబేద్ అలీ, వదూద్, చందు, అమీర్ హాస్మీ, భాగేందర్ సింగ్, జబ్బార్, మోహన్, అస్గర్ బేగ్‌లు పాల్గొన్నారు.

**సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ఓ.యూలో చీరెల పంపిణీ**

**తార్నాక..** సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, ఓ.యూ జేఏసీ నాయకులు వలిగొండ నరసింహ్మా, నల్లా లతా విశ్వజన్, ఎన్.పద్మ యాదవ్, కొండా రెడ్డి, పల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఓ.యూలో పనిచేసే ఉద్యోగినులకు చీరెలను పంపిణీ చేశారు. అంతకు ముందు సోనియా గాంధీ భర్త్ డే కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నియమకాలు సకాలంలో పూర్తి చేసి, యూనివర్సిటీలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు తేజావత్ వెంకట్ నాయక్, ఈరెంటి విజయ్ మాదిగ, రవితేజ, ఈశ్వర్‌లాల్, విజయ్ నాయక్, కరణ్, నగేష్, మోహన్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా పథకాలు ఎంతో మేలు**



పాల్గొన్న సిహెచ్.గిరి, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్ తదితరులు

**చిక్కడపల్లి..** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలు వారికి ఎంతో మేలు చేస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులఉ వివరించారు. శనివారం గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్.గిరి, బి.రమేశ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శంకర్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకింద రూ.10లక్షలు పెంచి ఎంతో మేలు చేశారన్నారు. గత ప్రభుత్వం కంటే మేలైన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేశ్, దినేష్, రెహ్మాత్, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్, శీలం సత్యనారాయణ, ప్రఫుల్‌రాంరెడ్డి, పద్మజ, బాబ్జీ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 250 గజాల స్థలం ఇవ్వాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చీమా శ్రీనివాస్

సైఫాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం కానుకగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ఉద్యమ కారులు గెలిపించి ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలిపింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ కేక్‌ను కట్ చేసి పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారులకు 250 గజాల స్థలాన్ని పంపిణిచేసి పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ జెఎసి మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌కు రాష్ట్ర ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, అలాగే ఉద్యమకారులకు నామినేటేడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. అలాగే తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు 'తెలంగాణ జాతిపిత'గా బిరుదు ప్రకటించాలని, సమాంధ్ర కార్పోరేట్ వర్గాల ఆధిపత్యాన్ని కొన్ని రంగాల్లో తగ్గించాలని, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 'ప్రజా సంఘం'గా తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, జంగా సుదర్శన్, పెరీదుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## కాకా విగ్రహానికి నివాళులు

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల ప్రముఖ దళిత నేత, తెలంగాణ ఉద్యమ కారుడు, కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాకా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసే ముందు తన తండ్రి విగ్రహం వద్ద ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని చెప్పారు. చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కాకా స్ఫూర్తితో పేద ప్రజలకు సేవలు అందిస్తామన్నారు.

## ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలకు వేదిక

**ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్**



ప్రదర్శనలో చేనేత మగ్గంను పరిశీలిస్తున్న శైలజా రామయ్యర్

హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త: ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలకు వేదిక అని ఇక్కడి సిల్క్, కాటన్ చీరలు చాలా ప్రత్యేకమైనవని తెలంగాణ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్ అన్నారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ స్కిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌కు ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చీరలంటే అమితమైన ప్రేమ అని ,కానీ నాణ్యమైనవి నేటి కాలంలో అరుదని,కానీ ఇక్కడ చాలా ప్రత్యేకమైన చీరలు లభిస్తాయన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను 80స్టాళ్లలో ఏర్పాటు చేశామని నిర్వాహకులు వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు తెలిపారు. చెందేరి, ఇక్కత్, బెనారస్, కొకతాకు చెందిన విభిన్న మైన చీరలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14వరకు ఈఎగ్జిబిషన్ ఉద యం 10గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## అడ్డగుట్ట బిఆర్ఎస్ నేత గోపాలపురం మురళీ మృతి



కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోపాలపురం మురళీధర్ (60) శనివారం మృతి చెందాడు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. 10 యేండ్ల పాటు అడ్డగుట్ట డివిజన్ టీడీపి అధ్యక్షునిగా, అడ్డగుట్ట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడు. అదే విధంగా దక్షిణ భారత దేశంలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్ట ఆవిర్భావంలో మురళీ పాత్ర ఎంతో కీలకమైంది. అడ్డగుట్టలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాల్లో మురళీ కీలకపాత్ర పోషించాడు. ఆయన మృతి చెందడం పట్ల అడ్డగుట్ట బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు ఏర్పడిందని అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, పెండెం మనోహర్, రామస్వామి, వసంతలు తెలిపారు.

## ఉద్యోగానికి వెళ్లిన యువకుడి అదృశ్యం



అడ్డగుట్ట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఉద్యోగానికి వెళుతున్నానని చెప్పి ఇంటినుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన తుకారంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ దయాకర్ తెలిపిన వివరాల ప్రకారం... తుకారంగేట్‌కు చెందిన రోహిత్ (23) దీపికలు దంపతులు. ఈ సంవత్సరం ఆగస్టులో వీరికి ప్రేమ వివాహం జరిగింది. ఇరువురి ఇంట్లో ఒప్పుకోకపోవడంతో తుకారంగేట్‌లోని కేజీ హాస్పిటల్ సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. రోహిత్ రెయిన్‌బో హాస్పిటల్‌లో పని చేస్తుంటాడు. ఈనెల 5న ఉద్యోగానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళిన రోహిత్ తిరిగి రాలేదు. భర్త ఇంటికి రాకపోవడంతో దీపిక ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో తెలిసిన వారిని, బంధువుల వద్ద ఆరా తీసినప్పటికి ఆచూకి తెలియకపోవడంతో శుక్రవారం దీపిక తుకారంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఆంగ్ల పుస్తకాల ఆవిష్కరణ

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వీక్షణం(కాలిఫోర్నియా) సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి, నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కె.గీత ఆంగ్ల పుస్తకం 'సెంటినరీ మూన్‌లైట్, ఇతర కవితలు, ఎట్ ది హార్ట్ ఆఫ్ సిలికాన్ వ్యాలీ(చిన్న కథలు) రెండు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని 13న నిర్వహించబోతున్నట్లు వీక్షణం భారతదేశ ప్రతినిధి గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ వివరించారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ సినీనటులు సుబ్బరాయశర్మ, మూయస్ ఇండియా చీఫ్ ఎడిటర్ ఆత్రేయ శర్మ హాజరై పుస్తకాలను ఆవిష్కరిస్తారని, వక్తలుగా ప్రముఖ కవులు, రచయితలు, అనువాదకులు వసీరా, ఎలనాగ, డాక్టర్ ఆలపాటి ట్యాగ్‌లైన్ కింగ్, శ్రీసుధ కొలచన, వి.విజయకుమార్ తదితరులు పాల్గొంటారు.

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**బిఆర్‌టియు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య**



చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటోరంగ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్‌టియు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంతో బిఆర్‌టియు ఆటో యూనియన్ ముఖ్యనాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. వేముల మారయ్య మాట్లాడుతూ ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది మంది ఆటోడ్రైవర్లు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డునపడే ప్రమాదం ఉందని, వీరికి పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను ఆటోడ్రైవర్లకు జీవనభృతి కింద నెలకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటోమోటారు రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యూనియన్ తరఫున అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్‌లు కేటాయించాలని, ఆటోమీటర్ రేట్లు పెంచడంతో పాటు కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, ఓలా, ఊబర్ సంస్థలను ప్రభుత్వం ఆధ్వర్యంలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలనర్సింహా, ఉపాధ్యక్షుడు శాతం రమేశ్, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.రాంకిషన్, ఆటోయూనియన్ హైదరాబాద్ నగర అధ్యక్షుడు పి.నిరంజన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.వాజీద్‌బాయ్, కార్యదర్శి ఎండి.పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ నుంచి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**తెలంగాణ మాల సంఘాల ఫోరం**




సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ, రాజవస్తాద్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పటు చేయబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో అదిలాబాద్ నుంచి శాసనసభ్యులు ఉన్నప్పటికీ మంత్రివర్గంలో చోటు లభించలేదని వెంటనే ఆజిల్లానుంచి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ మాల సంఘాల ఫోరం అధ్యక్షులు కె.బాలకృష్ణ, ఎస్సీ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్.రాజవస్తాద్, జాతీయ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు కరణం కిషన్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటైన మంత్రి మండలిలో ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన శాసన సభ్యులకు మంత్రి మండలిలో చోటు లభించిందని కానీ అభివృద్ధికి అత్యంత వెనబడిన జిల్లా అత్యధిక శాతం ఎస్సీ,ఎస్టీ ప్రజలు నివసిస్తున్న అదిలాబాద్ జిల్లానుంచి మంత్రి మండలిలో స్థానం కనిపించలేదన్నారు. కావున ఉమ్మడి అదిలాబాద్ నుంచి ఎన్నికైన ఎస్సీ,ఎస్టీ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మన్నెశ్రీరంగా, పి.రఘురాం, ఆవుల సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్ సౌకర్యం హర్షణీయం

**ఉచితంగా విద్య, వైద్యం కూడా అమలు చేయాలి: ఆప్ డిమాండ్**


సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఒకటి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్‌లలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం హర్షణీయమని ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునాగౌడ్ చెప్పారు. శనివారం ఆప్ కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్‌లో కలిసి వారు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ కాపి కొట్టిందని, దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి ఆప్ మ్యానిఫెస్టోనే కారణమన్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ఆప్ ఉచితంగా విద్య, వైద్యం, నీరు, విద్యుత్, మహిళలకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పిస్తున్నదని, అంతేకాకుండా నెలవారి భత్యం గురించి ఆప్ చేసిన వాగ్ధానాలు సక్రమంగా అమలు చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజాధరణ పొందుతున్నదని చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ హామీలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో అమోదించిన మహిళా బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

## రాష్ట్రంలో కులగణనపై కేబినెట్‌లో తీర్మాణం చేయాలి

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్**

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కులగణనపై కేబినెట్‌లో తీర్మాణం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ డిమాండ్ చేశారు. ప్రగతిభవన్‌ను జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. బీసీలకు గత ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో బీసీలు ఆర్థిక, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఈ వర్గాల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణలో కులగణనను నిర్వహించడానికి కేబినెట్ తీర్మాణం చేసి బీహార్ మాదిరిగా ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, తద్వారా రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల అవకాశాలను 42శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీని అమలు పరచడానికి అనుకూలత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో సమితి గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న, బీసీ సీనియర్ నాయకురాలు మట్ట జయంతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పారసాని దుర్గేష్, మహిళా కార్యదర్శి శ్రీలత, కేంద్ర కమిటీ సభ్యులు బండారు బైద్యనాథ్, సీనియర్ మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పంగ నర్సింహులు యాదవ్, కోషిగ అనికేత్, కామిశెట్టి కృష్ణ, దాసు బలరామ్, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ చంద్రస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, శోభాయాత్ర



శేరిలింగంపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మదీనాగూడ రామకృష్ణ నగర్‌లో కొలువుదీరిన శ్రీ హరిహర క్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయం 12వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపారు. బ్రహ్మోత్సవాలు, శోభాయాత్రలో భాగంగా మద్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు



రామకృష్ణనగర్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వి.జగదీశ్వర్‌గౌడ్

నిర్వహించారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ శ్రీసీతారామచంద్రస్వామివారి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ కోసం 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సాయంత్రం 6 గంటలకు సీతారామస్వామివారి శోభాయాత్ర అంగరంగ వైభవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ చైర్మన్ పదవికి తిమప్ప రాజీనామా

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్(వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ) చైర్మన్, బిఆర్‌ఎస్ నేత తిమ్మప్ప తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల శాఖ ముఖ్యకార్యదర్శికి పంపించారు. 2017లో రాష్ట్ర కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన తిమ్మప్ప, ఇటీవలి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అధికారం కోల్పోయి...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై విశ్వాసం ఉంచిన కెసిఆర్‌కు, తన పదవీకాలంలో అన్నివిధాలుగా సహకరించిన అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పర్వతారోహకుడు భూక్య యశ్వంత్‌ను సత్కరించిన బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆస్ట్రేలియాలోని ఎత్తైన శిఖరం మౌంట్ కోస్కియుస్కో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించిన తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్‌కు చెందిన భూక్య యశ్వంత్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఘనంగా సత్కరించారు. శనివారం రామ్‌నగర్‌లోని దత్తాత్రేయ తన అధికార నివాసంలో యశ్వంత్‌ను అభినందించారు. ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన శిఖరాలను అధిరోహించే సవాలను స్వీకరించి మూడవ పర్వతాన్ని అధిరోహించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఆఫ్రికాలోని ఎత్తైన శిఖరం కిలిమంజారో పర్వతాన్ని జయించాడని, భారతదేశంలోని అనేక ఇతర పర్వతాలను కూడా అధిరోహించాడన్నారు.

## కెసిఆర్ కోలుకోవాలని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకొని తిరిగి రావాలని కోరుతూ జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వివేకానంద నగర్ డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కోసం తన ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కెసిఆర్ అని ఆయన ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని, తను ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు ప్రజల కోసం జీవించాలని ఆ వేంకటేశ్వరస్వామికి అర్చన, ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు శ్రావణిరెడ్డి, సింధు, శిరీష, లత, రాధిక, జయ, అనిత తదితరులు పాల్గొన్నారు.

**కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు**


బిఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం కూకట్‌పల్లిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దానం నాగేందర్‌కు మున్నూరు కాపు మహాసభ అభినందనలు




ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు మహాసభ ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, కాపు సంఘం నాయకులు కూరపాటి సుధీర్ కుమార్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళారపు లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటే దానంతటదే విజయం వరిస్తుందని దానికి దానం నాగేందర్ నిదర్శనమని అన్నారు. ఖైరతాబాద్ ఆవిర్భావం తరువాత మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఘనత దానం నాగేందర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఆసిఫ్‌నగర్ నియోజకవర్గం నుంచి కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత దానందేనని అన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉండటం వల్లనే ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి దానం నాగేందర్ చరిత్ర సృష్టించారన్నారు.

## విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి



హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం భాష్యం విద్యాసంస్థల జోన్ 2 పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వచ్చే పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు. భవిష్యత్తులు మీదే అంటూ ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ మార్కేండేయు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

## గండిపేట మండలంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదినం



బండ్లగూడలోని కాళీమందిర్ వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని కాళీమందిర్ వద్ద రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కస్తూరి నరేందర్ ముదిరాజ్, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డిల నాయకత్వంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను తీసుకువచ్చి పార్టీ ముఖ్య నాయకులంతా కలిసి కేక్‌ను కట్‌చేసి, ఒకరికొకరు పంచుకొని ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్, కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ సోనియాగాంధీ సమర్థ నాయకత్వం వల్లనే 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో మళ్లీ భారీ మెజారిటీతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. మనదేశం ఇంత వేగంగా అభివృద్ధి చెందిందంటే పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న సంస్కరణల ఫలితమే అని స్పష్టం చేశారు. రాజీవ్‌గాంధీ, పీవీ.నర్సిహ్మారావ్, మన్మోమన్‌సింగ్‌లు తీసుకున్న బలమైన నిర్ణయాలే మనదేశ పురోగతికి కారణమని వివరించారు. మళ్లీ రాహుల్‌గాంధీ ప్రధాని అయితే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచానికి దిశా నిర్దేశం చేసే స్థాయిలో నిలబడుతుందని వారు స్పష్టం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సైతం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆంజనేయులు, హరికృష్ణ, నవీన్, టింకురెడ్డి, రాంప్రసాద్, విష్ణు, శ్రీనివాస్, నర్సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణి



సోనియాగాంధీ జన్మదిన వేడుకల నుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి, చిత్రంలో లక్‌పతి యాదగిరిగౌడ్, గరిగంటి శ్రీదేవి, కె.మురళీకృష్ణ

హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన తెలంగాణ ప్రజలకు పండుగ అని అంబర్‌పేట సెగ్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి అన్నారు. ఆమె పుట్టిన రోజునే సిఎం రేవంత్‌రెడ్డి రెండు ప్రత్యేక సంక్షేమ ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకల సందర్భంగా ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి లక్‌పతి ఎ.యాదగిరి గౌడ్, నల్లకుంట మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎ.జ్యోతి యాదగిరిగౌడ్, గరిగంటి రమేష్,కె.మురళీకృష్ణ, రామ్‌మోహ్మన్,మోతె రోహిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభావేధికపై డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి మాట్లాడారు. 2009 డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. సోనియా మాట మేరకే తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి ఎలా ఉంటుందో మనం చూడలేదని, తెలంగాణ తల్లి సోనియామ్మ రూపంలో ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా పరిపాలన సాగుతుందన్నారు.సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెడి నర్సింహారెడ్డి, నాగేష్‌గౌడ్, ఆర్.నర్సింగ్‌రావు, కె.శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, రామకృష్ణ, కిరణ్, బి.సత్తయ్యకుమార్ పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యేలు



చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, ఏడు మంది బిజెపి ఎమ్మెల్యేలు

చార్మినార్, డిసెంబరు 9 ప్రభాతవార్త : చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరాన్ని శనివారం కేంద్రమంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డితో పాటు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఏడు మంది బిజెపి ఎమ్మెల్యేలు,బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డిలు సందర్శించారు.శ్రీ భాగ్యలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి,సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పల్లవి హరీష్ బాబు,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి,ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త,ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డిలు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరానికి చేరుకున్నారు. మందిరం ట్రస్టీ శశికళ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరానికి బిజెపికి చెందిన ఎనిమిది మంది బిజెపి శాసన సభ్యులు రావల్సి ఉండగా ఏడు మంది బిజెపి ఎమ్మెల్యేలు మాత్రమే వచ్చారు. గోషామహల్ నియోజకవర్గం నుంచి మూడవ సారి శాసన సభ్యులుగా విజయం సాధించిన రాజాసింగ్ రాలేదు.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలి కారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,కిసాన్ మోర్చ ప్రతినిధి మధుసూధన్ రెడ్డి, గోల్కొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి టి.ఉమామహేంద్ర, ఉపాధ్యక్షులు ఎం.కుమార్, చార్మినార్ నియోజకవర్గం బిజెపి కంటెస్ట్ ఎమ్మెల్యే మెఘారాణి అగర్వాల్, బిజెపి నాయకులు జి.హనుమంత రావు, ఉమేష్ సింగానియా, పవన్ మిశ్ర, మీర్ ఫిరాసత్ అలీ బాక్రీతో పాటు పలువురు పాల్గొన్నారు.చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ



అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్,అయ్యప్ప స్వాములు

యాకుత్‌పుర,డిసెంబరు 9 ప్రభాతవార్త : పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని నందిముస్లాయిగూడలో శనివారం అయ్యప్ప స్వాములు అన్నం కృష్ణ,శ్రీ కాంత్,డప్పు వినోద్‌ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం జరిగింది.పూజ కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువ కళాకారులను కూచిపూడి నృత్యశైలిలో ప్రదర్శన

చిక్కడపల్లి డిసెంబరు 9 ప్రభాతవార్త: నృత్యమాల అకాడమి ఆఫ్ ఇండియన్ డాన్సెస్ 39వ వార్షికోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ నర్తకి మాధవీమాల, డైరెక్టర్ నిష్టల సుధామాల వివరించారు. నృత్యోపాసన శీర్షికన నిర్వహించే ఈ నృత్య కార్యక్రమంలో దాదాపు 45 మంది యువకళాకారులను కూచిపూడి నృత్యశైలిలో వివిధ అంశాలను ప్రదర్శించబోతున్నామని, స్వర్గీయ ఏయుఆర్.సోమయాజులు రచించిన నృత్యనాటిక 'యవోధాకృష్ణ' శ్యామశాస్త్రి రచించిన 'కామాక్షి స్వరజతి' ప్రత్యేకాంశాలుగా ఉంటాయన్నారు. శనివారం చిక్కడపల్లిలో ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కల వాఖ ఉపసంచాలకులు జి.వసుంధర ఆవిష్కరించి ప్రసంగించారు. 1984లో వరంగల్‌లో ప్రారంభించిన నృత్యమాల సంస్థ జంటనగరాలకు చెందిన యువకళాకారులను వివిధ నృత్యరీతులలో తీర్చిదిద్దుతూ, అమెరికాలో సైతం, తమ శాఖ ద్వారా ప్రవాసభారతీయులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కావ్యచంద్రిక, శృతి వారణాసి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమీర్‌పేటలోని షీష్ మహల్ సమీపంలో రోడ్డుపై పర్పుల్ కలర్ టీ షర్టు, బ్రౌన్ కలర్ ఫ్యాంట్, యాష్ కలర్ జాకెట్ ధరించిన సుమారుగా 55-60 ఏళ్ళ వయసున్న గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయవాదులు జాతీయ సమావేశాలు జయప్రదం చేయండి

**ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్**



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దేవరాజ్‌గౌడ్, విజయ్ డానియల్

హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా రెండు దశాబ్దాలుగా న్యాయవాదులకు సేవలు అందిస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెసనల్ అసోసియేషన్ (ఐఎల్పీఏ)మూడో జాతీయ మహాసభలు నగరంలో జరగనున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరాజుగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ్ డానియల్ తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు మాసబ్‌ట్యాంక్‌లోని ఫైన్‌ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ న్యాయవాదులు చట్టాలపై ఆంగ్లంలో పట్టుసాధించేలా క్రమంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయమూర్తిగా సిద్ధపడే వారికే తమ సంస్థ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ఇక్కడ శిక్షణ పొంది 53మంది పిపిలుగా, పలువురు న్యాయవాదులుగా ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రతినిధులు మల్లెల భాస్కర్, పి.మల్లేష్, మోషే మార్పు, గంగెయుడు, డేవిడ్, లక్ష్మీ, దేవి, యాదయ్య, హేమలత పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ఉప్పల్‌లో మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎసిపి చంద్రశేఖర్, సిఐ అశోక్, ఆర్టీసి డిఎం శ్రీనివాస్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** మహాలక్ష్మి పథకం కింద పేదలకు ఉచిత బస్సుప్రయాణం చేసే అవకాశాన్ని శనివారం ఉప్పల్ ఆర్టీసి అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని మల్కాజిగిరి ఎసిపి సి.హెచ్.చంద్రశేఖర్, ట్రాఫిక్ సిఐ నాగుల అశోక్, ఎస్ఐ నెహ్రూ, ఆర్టీసీ డిపో మేనేజర్ హరికీర్తి శ్రీనివాస్, ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలు ఆశా చౌహాన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత బస్సుప్రయాణాన్ని ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఉప్పల్ డిపోలో ఉన్న 116 బస్సులలో ప్రతి మహిళ ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టీసి డిఎం శ్రీనివాస్ తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన దేవీరెడ్డి సుధీర్‌రెడ్డికి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జీవీ.సాగర్‌రెడ్డి, వార్డు సభ్యుడు డాక్టర్ బి.విజయరంగా, ఉదయ్‌గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. (ఎల్‌బినగర్, ప్రభాతవార్త)

## తెలంగాణ శాసనసభలో మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభలో శనివారం మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. 23 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆమె ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించి మూడు సార్లు మంత్రిగా పని చేసిన ఆమె ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం గమనార్హం.

**అమరవీరులకు నివాళులర్పించి అసెంబ్లీకి..** బిఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన ఎమ్మెల్యేలతో కలిసి శనివారం ఉదయం గన్‌పార్కు వద్ద అమర వీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం సబితా ఇంద్రారెడ్డి శాసనసభకు వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్‌ఒవైసీ ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణలో తొలి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సబితా ఇంద్రారెడ్డి ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఆసీనురాలు కావడం గమనార్హం.

## చరిత్ర పుటల్లో సోనియాగాంధీ పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది : శ్రీపాల్‌రెడ్డి



డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డికి కేకు తినిపిస్తున్న నాయకులు

**సైదాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన నేతగా సోనియాగాంధీ చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచిపోతారని చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని చంపాపేటలో శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేట్ చేసి అనంతరం బైరామల్‌గూడలోని కీర్తన ఫౌండేషన్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు గ్యారంటీలను అమలు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా ఏకరుద్రాభిషేకం

**ఎల్‌బినగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కార్తిక మాసం సందర్భంగా కొత్తపేట మారుతినగర్‌లోని శ్రీప్రసన్నఆంజనేయస్వామి, శ్రీరాజరాజేశ్వరి, శ్రీ హరి హరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. కార్తీకమాసంలో భాగంగా ప్రతిరోజు దేవాలయంలో పరమశివునికి ఏకరుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈనెల 11వ తేదీ సోమవారం మాస శివరాత్రి సందర్భంగా లక్షబిల్వార్చన, మహాలింగార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన మహా జ్యోతిర్లింగార్చన తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయం అర్చకుడు సుధీర్‌శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



కార్పొరేటర్ లచ్చిరెడ్డి పరీక్షలు చేయించుకున్న వైద్యులు

**వనస్థలిపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కామినేని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కామినేని హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని కాలనీ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ కాలనీ అధ్యక్షుడు పంపన వెంకటేశ్వర్లు, జైపాల్‌రెడ్డి, శరత్, రవిశంకర్, మధుసూదన్‌రెడ్డి, శైలేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, వైద్యులు కార్తీక్, వంశీ, స్టెల్లా, లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు




ఉప్పల్ మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళా క్షేత్రం గురువు పావని శ్రీలత శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహిచారు. ఈ సందర్భంగా శ్రీ అనాపత్తిం, నమశ్శివాయతే, రామాయణ శబ్దం, జతిస్వరం, దశావతార శబ్దం, తీరు తీరు జవరాల, మండూక శబ్దం, మీనాక్షి పంచరత్నం, హనుమ తిల్లాన అంశాలను కళాకారులు నయన, ఆద్య శృతి, జోషిక, హంసిని, పూర్వజ, గీతిక, తాన్విక, శరణ్య, సంజన, చైత్ర, సహన, అలేఖ్య, నిహారిక, కీర్తన, అభినయ తదితరుల ప్రదర్శించి మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## సోనియాగాంధీని తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు : సంతోష్‌కుమార్

**తార్నాక, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్‌నాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో లాలాపేట్‌లో సోనియాగాంధీ బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు ఖచ్చితంగా అమలు అవుతాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రం ప్రగతిపథంలోకి వెళ్లనుందన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడీ అనిత, మాడ పద్మావతి, మాడ శైలెందర్, దాడిగ సందీప్ రాజ్, బ్రహ్మాజీ, గంట రాజు సాగర్, కిషోర్ యాదవ్, శైలందర్, శేఖర్ గౌడ్, స్వరూప, బాబా, అశోక్,జాఖీర్, రాజు, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి అందెల శ్రీరాములు ఘన సన్మానం



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న అందెల తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ శనివారం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డిని కలిసారు. రాష్ట్ర పార్టీ కార్యాలయానికి తరలివెళ్ళిన ఆయన అక్కడ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాలు స్మితారెడ్డి తదితరులతో కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## బిఆర్ఎస్ నాయకులకు బెదిరింపు కాల్స్ పూర్తిగా అవాస్తవం : వెంకటేష్‌యాదవ్

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బి.ఆర్.ఎస్ కార్పొరేటర్ల భర్తలను, నాయకులను మైనంపల్లి అనుచరులు బెదిరింపులకు గురి చేస్తున్నారనేది పూర్తిగా అవాస్తవమని మల్కాజిగిరి కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ తెలిపారు. నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ మల్లన్నస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ నాయకులను, కార్పొరేటర్ల భర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నామనేది పూర్తిగా అవాస్తవమని, తాము ఎవ్వరిని బెదిరింపులకు గురి చేయాలేదని తెలిపారు. తమపై లేనిపోని నిందలు మోపవద్దన్నారు. మైనంపల్లి హన్మంత్‌రావు స్థాయిని తగ్గించేలా చేస్తే తాము ఊరుకునేది లేదని, చిల్లర రాజకీయాలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సార్ ప్రసాద్, చెన్నారెడ్డి, మోతె సాయికుమార్, ఇందిరా, చంద్రశేఖర్, శ్రీనివాస్, చాకో, ప్రభావతి, అర్వరాజు, జయప్రకాష్, జాన్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ప్రజల సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం అభినందనీయమని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇనుప బారికేడ్లను తొలగించి ప్రగతి భవన్ పేరు మార్చి జ్యోతిరావుఫులే భవంగా మార్చి ప్రజాదర్బార్‌గా నామకరణం చేయడం హర్షణీయమని పేర్కొంటూ రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో ప్రజలు తమ సమస్యలను తెలియపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు శ్రీనివాస్, చౌకి రవికముఆర్, ఆకుల రాజు, రామకృష్ణ, వేమూరి విజయ్‌కుమార్, కృపాకర్‌రెడ్డి, చెగిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుక్‌నగర్ బస్ డిపోలో అట్టహాసంగా పారంభమైన మహాలక్ష్మి పథకం

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్టీలో డిపోలో 107 బస్టాప్ వద్ద సోషల్ వెల్ఫేర్ అధికారులు టి.కృష్ణ ప్రభ, చైతన్యపురి డిపో మేనేజర్ డి.హరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరి మాట్లాడుతూ బస్సులలో ప్రయాణం చేసే మహిళలు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. ఆర్టీసి బస్సులలో ప్రయాణం సురక్షతమని, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసిబస్సులోనే ప్రయాణించాలని కోరారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసు లలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. స్థానికత ధృవీకరణకోసం గుర్తింపుకార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలన్నారు. అంతరాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. ప్రయాణించే ప్రతి మహిళకు జీరో టికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. కిలోమీటర్ల ప్రయాణ విషయంలో ఎటువంటి పరిమి తులు లేవన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ప్రజలకు అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, 6 గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బోరంపేట కృష్ణ, బాకారం లక్ష్మణ్, ఈగ ఒఅజయ్య, తెల్కల మోహన్‌రెడ్డి,శ్రీకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, తౌఫిక్, జలీల్‌పాషా, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, పూస సత్తయ్య, శ్రీకాంత్‌యాదవ్, సతీష్‌గౌడ్, అజ్మత్, సంధ్యారాణి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నాం: లార్డ్స్ చైర్మన్ బీరప్ప

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో కూడా చక్కగా తీర్చిదిద్దుతున్నట్లు లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్, మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప స్పష్టం చేశారు. బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఉద్దేశించి క్రీడో కార్యక్రమంపై ఏర్పాటు చేసిన క్రీడో అవగాహన సదస్సుకు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచుతూ వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి లార్డ్స్ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇప్పటి నుండే ప్రయోగశాలలో విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో చదువులో బాగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్‌కుమార్, ప్రిన్సిపాళ్ల రామిడి సంతోష్, బానూరి శ్రీనివాస్‌రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, క్రీడో ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా జిల్లెలగూడ లార్డ్స పాఠ శాలలో శనివారం హరితహారం సందర్భంగా చైర్మన్ సిద్దాల బీరప్ప మొక్కలు నాటి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్‌కుమార్, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు.. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం



మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్న పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్ర నాయకురాలు, యుపిఎ మాజీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్థానిక కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరి ్సంహారెడ్డి పార్టీ నాయకులతో కలిసి బడంగ్‌పేట్ చౌరస్తాలో కేకు కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్, బందారి మనోహర్, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, మర్రి తిరుపతిరెడ్డి, రొడ్డ రాజు, ఇక్కె శ్రీనివాస్, సుభాన్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఉచిత బస్సు పథకానికి శ్రీకారం...**సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీల్లోని మహిళల ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ పథకాన్ని శనివారం మేయర్ పారిజాత మిదానిడిపో వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పలువురితో కలిసి డిపోలో ఆర్టీసి బస్సును ప్రారంభించి మహిళలకు ఫ్రీ టిక్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, మహిళా పోలీసులు, సిబ్బందితో పాటు బాలాపూర్ మహిళా కాంగ్రెస్ కార్యకర్త తూళ్ళ సునీత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కోలుకోవాలని జిల్లెలగూడ కట్ట మైసమ్మకు పూజలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కెసిఆర్ సేవలు రాష్ట్రానికి అవసరమన్నారు. పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కొండ్రు గౌరీ శంకర్, బైగళ్ళ బాలమణి, నాయకులు దీప్‌లాల్‌చౌహాన్, దయానంద్‌ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అబ్బనమోని గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న శశిధర్‌రెడ్డి తదితరులు




శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఎల్‌బినగర్, వనస్థలిపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చైతన్యపురిడివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం దిల్‌సుక్‌నగర్ చౌరస్తాలో శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అధికారాన్ని అప్పగించాలని సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దుల వెంకటేష్‌యాదవ్, వేణుగోపాల్‌యాదవ్, సత్యనారాయణ, వన్నాడి శ్రీనివాస్, కౌశిక్, శశికళ, శాంతి, వేణు, కృష్ణ, మారుతి, శరత్ పాల్గొన్నారు.

**శాంతినికేతన్ వికలాంగులకు పాఠశాలలో...** బి.ఎన్.రెడ్డిడివిజన్‌లో మధుయాష్కిగౌడ్ ఆదేశాలతో శాంతినికేతన్ మానసిక వికలాంగులకు పాఠశాలలో నిర్వహించిన సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానసిక వికలాంగుల విద్యార్థుల మధ్య కేకులు కట్ చేసి పండ్లు, బిస్కట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాసు ఉమేష్ గౌడ్, రవిగౌడ్, సునీల్‌గౌడ్, స్వర్ణమాధవి, సురేష్, నారాయణగౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జగన్‌రెడ్డి, నానిగౌడ్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.


**చిరంజీవిగౌడ్ అధ్వర్యంలో...** తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్ ఆదేశాలమేరకు శనివారం నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు చిరంజీవిగౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నాగోల్ ఆశ్రయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు కేక్‌కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి, ఇంద్రాల రమేష్, డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, బింగి రాంబాబు, మెట్టు సత్యనారాయణ, భవానీ శంకర్, సర్వీ రాములు, సహదేవ్, పంగా గౌతం, కొత్త నవీన్, కె.రాఘవేందర్, ఎన్.రాఘవేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**ఆర్కేపురంలో...** ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేతఅధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆర్కేపురం చౌరస్తాలో సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం, కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావ్, గట్ల రవీంద్ర, ఎన్ఎస్‌యుఐ శివ, బండి గోపాల్ రావ్, చిలుకూరి లక్ష్మీరామాచారి, నిర్మలారెడ్డి, రేణుక, కోటేశ్వరి, జయశ్రీ, రమాదేవి, మమత, జ్ఞానేశ్వర్, బొడ్డుపల్లి మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సైదులు, సాయి, జెల్లా జగన్నాధం, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు ఎఎన్ఆర్ గార్డెన్‌లో నేడు ఘన సన్మానం

**నాచారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఉప్పల్ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డికి ఉదయం మల్లాపూర్‌లోని ఎఎన్ఆర్ గార్డెన్‌లో ఘన సన్మాన కార్యక్రమం ఉంటుందని సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు నాచారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి జేఏసీ నాయకులు, ఉద్యమకారులు, బస్తీ సంఘాలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ వాసులు, శ్రేయోభిలాషులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వినాయక్‌నగర్ డివిజన్‌లో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు



సోనియా పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మైనంపల్లి తదితరులు

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను శనివారం వినాయక్‌నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ధర్మేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పాల్గొని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల కోసం ఉచితంగా బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, ఏ ప్రభుత్వం చేయలనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇంగ్లీష్‌లో ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మారెడ్డి దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు తన వంతు సేవ అందిస్తానని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజల కోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : చెకొలేకార్



సోనియా జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చెకొలేకార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలకు మలక్‌పేటనుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

**షేక్ అక్బర్ ఆధ్వర్యంలో...**సోనియా జన్మదిన సందర్భంగా మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ ఆధ్వర్యంలో మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులు ఆనంద నిలయాలుగా ఉంటాయన్నారు. ప్రజలందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావేటి శ్రీకాంత్, బాబు శ్రీనివాస్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, అశ్వాక్‌ఖాన్, గంట్ల కృష్ణ, నగేష్, కిషన్ సింగ్, సంగిరెడ్డి, మహేష్, రాహుల్‌సింగ్, మదన్‌బాబు, విజయ్, అరవింద్ తదిరులు పాల్గొన్నారు.